## పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి

పులివెందుల రూరల్, నవంబరు 23, ప్రభాతవార్త ః



పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గంలో రూ. 11.15లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి ఆరు మందికి మంజూరైంది. శనివారం ఆయన నివాసంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవ పథకం పరిధిలోకి రాని వైద్య సేవలు పొందిన పేదలకు అండగా నిలిచేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కాంబల్లెకు చెందిన ఇసుకపల్లె వర్షిణిరెడ్డికి రూ.8.34లక్షలు, బూచుపల్లెకు చెందిన మార్తల లక్ష్మిదేవికి రూ.లక్ష, అగడూరుకు చెందిన సారెడ్డి గంగిరెడ్డికి రూ.62వేలు, సుంకేసులకు చెందిన క్రిష్టిపాటి శేవ్తకు రూ.60వేలు, ఉలిమెళ్లకు చెందిన కుంచపు వెంకట శివకు రూ.53వేలు, మిద్దె రాధకు రూ.7వేలు ఆర్థిక సహాయం మంజూరు కాగా లబ్ధిదారులకు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



ఆదివారం 24 నవంబర్ 2024


## పల్లె పండగ పనులలో పురోగతి సాధించాలి

రాయచోటి, నవంబరు 23, ప్రభాతవార్త:



పల్లె పండగ పనులలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పల్లె పండగ పనులు అంగన్‌వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు నీటి వసతి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ నీటి సరఫరా శాఖ ఐసీడీఎస్ శాఖాధికారులు, సిబ్బంది మరియు ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాలను నిర్వహించి పురోగతి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఎస్ఈని మరియు పీడీ డ్వామాను ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ ఎస్ఈ దయాకర్‌రెడ్డి, పీడీ డ్వామా వెంకట రత్నం, ఐసీడీఎస్ పీడీ రమాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసన్నకుమారం పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యతా పనులపై పరిశీలన





పీలేరు నవంబర్ 23 ప్రభాతవార్త ః

పీలేరు నియోజకవర్గంలోని కలకడ మండలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత పనులపై క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, అన్నమయ్య జిల్లావ్యాప్తంగా వివిధ మండలాలలో సుడిగాలి పర్యటన నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం, కలకడ మండలంలో చేపడుతున్న ప్రభుత్వ పనులపై కలకడ ఎంపీడీవో కార్యాలయంలో వివిధ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారాలు, అపార్ ఐడీల మంజూరు, తదితర అంశాలలో కలకడ మండల సిబ్బంది బాగా పనిచేస్తున్నారని దీనిని ఇలాగే కొనసాగించాలని వారికి సూచించారు. సర్వే రాళ్లపై గుర్తులు చెరిపి వేసే కార్యక్రమం గురించి మాట్లాడుతూ సర్వే రాళ్లపై ఎలాంటి పేర్లు గుర్తులు ఉండరాదని, ఈ పనిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండలంలో ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణాల గురించి సమీక్షిస్తూ మండలంలో ఎన్ని ఇల్లు పూర్తయ్యాయి, పూర్తికాని ఇళ్లకు ఎటువంటి సమస్యలు ఉన్నాయి వంటి ప్రశ్నలను ఇంజనీరింగ్ అసిస్టెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి లోన్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. అనంతరం మండలంలోని మాదిగ పల్లె అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ ఉన్న వసతులపై ఆరా తీసి అంగన్వాడి కేంద్రానికి చెందిన సిబ్బందికి తగు సూచనలను చేశారు. అనంతరం బాట వారి పల్లి గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి అక్కడి విద్యార్థినిలతో పాఠశాలకు సంబంధించిన వసతులు మరియు సమస్యలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో త్రాగునీటికి ఆరో ప్లాంట్ ను త్వరగా ఏర్పాటు చేయాలని ఎంఈఓ ని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎర్రకోట వారి పల్లె పంచాయతీ, వెంకటగారిపల్లె గ్రామంలో చేపడుతున్న సిసి రోడ్డు పనులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలను చేశారు. ఈ పర్యటనలో కలకడ మండల తాసిల్దార్ ఫణి కుమార్, ఎంపీడీవో అబ్దుల్ రహీం, హౌసింగ్ అధికారులు, మండల సర్వేయర్, ఎంఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## టౌన్‌బ్యాంకు అభివృద్ధికి తనవంతు సాహకారం

వందేళ్ళ చరిత్రలో ఛైర్మెన్ ఏకగ్రీవమయ్యే అవకాశం

విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త :

వందేళ్ళ చరిత్రల్లో టౌన్‌బ్యాంకుకు ఛైర్మెన్‌గా ఏకగ్రీవమయ్యే అవకాశం దక్కడం అభినందనీయమని, బ్యాంకు అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం ఆయన నివాసం వద్ద టౌన్‌బ్యాంకు ఎన్నికలకు నామినేషన్లు వేసిన డైరెక్టర్లతో కలసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడతూ ఎంతోచరిత్ర కలిగిన మదనపల్లె కో-ఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు ఎన్నికకు తొలిసారిగా 12మంది డైరెక్టర్లు వేసిన నామినేషన్లు ఏకగ్రీవ మయ్యే అవకాశం దక్కడం తెలుగుదేశం పార్టీకి శుభసూచికమన్నారు. పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారందరికి ఈ ఎన్నికలే తగిన గుర్తింపు ఇచ్చాయన్నారు. కూటమిలోని టిడిపి, బిజెపి, జనసేన పార్టీలకు చెందిన వారికే డైరెక్టర్లుగా ఎన్నుకోవడం జరుగుతుందతన్నారు. రూ.90కోట్లు డిపాజిట్లు ఉన్న టౌన్‌బ్యాంకు వల్ల వేలాదిమంది ఖాతాదారులు వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారన్నారు. నాదేళ్ళ విద్యాసాగర్ ఛైర్మెన్‌గా తొలిసారిగా ఏకగ్రీవం అయ్యే అవకాశం దక్కడం సంతోషకరమన్నారు. వందేళ్ళ చరిత్రలో మొదటిసారి ఎన్నికలు లేకుండా జరగడం ఇదే తొలిసారి అన్నారు. అనంతరం ఛైర్మెన్‌గా ఎన్నిక కాబడే నాదేళ్ళ విద్యాసాగర్ మాట్లాడుతూ నామినేషన్ వేసిన రోజే అన్ని ఇనామినేషన్‌గా పేర్కొనడం ఇదే తొలిసారి అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో బ్యాంకు అభివృద్ధి అన్ని విధాల చేపడుతామన్నారు. పీలేరు, పలమనేరులో కూడా నూతన బ్యాంకు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లుగా నామినేషన్లు వేసిన ముక్తియార్‌ఖాన్, రవీంద్రనాథ్, భాస్కర్‌కుమార్, సోమశేఖర్, నిరంజన్‌కుమార్, నాదేళ్ళ వెంకటేశ్వర్ ప్రసాద్, రవికాంత్‌బాబు, రామిశెట్టి భాస్కర్, ఆకుల క్రిష్ణమూర్తి, పఠాన్ సర్దార్‌ఖాన్, జోలిపాలెం క్రిష్ణమూర్తి దేవేంద్రబాబు, టిడిపి నాయకులు షంషీర్, నాగూరువల్లి, వేణుగోపాల్, రాజేష్, మంజునాథ్ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి 5 రోజుల శిక్షణ కార్యక్రమం

రాయచోటి, నవంబరు 23, ప్రభాతవార్త:



రాయచోటి జిల్లా కేంద్రంలో ఈనెల 21వ తేదీ నుంచి 5 రోజుల శిక్షణ తరగతులు జిల్లా వ్యవసాయాధికారి చంద్ర నాయక్ ప్రారంభించారు. జిల్లాలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులందరూ తప్పకుండా ఈ పంటలో నమోదు చేసుకోవాలని అలాగే బీడు భూముల్లో ప్రకృతి వ్యవసాయ కరవు నివారణ, మోడళ్లను అవలంభించాలని రైతులందరితో ఈ మోడల్ వేయించే దిశగా సిబ్బంది అందరూ కృషి చేయాలని తెలిపారు. డీపీఎం ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతులతో ప్రకృతి వ్యవసాయంలో భాగమైన ఘనజీవామృతం ద్రవ జీవామృతం జీవ ఉత్ప్రేరకాలు ఎక్కువ మోతాదులో తయారు చేయించి వారి సాగుకు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పథక మేనేజర్ ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కేడర్ల వారికి ఇది ఒక చక్కని అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటీ యూనిట్ ఇన్‌ఛార్జి ఐసీఆర్‌పీ డీపీఎం ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై విచారం వ్యక్తం చేసిన మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మండిపల్లి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించిన మంత్రి రాంప్ర సాద్ రెడ్డి**



## గోకుల నిర్మాణాలలో నాణ్యత లోపించరాదు

- ఏపీడీ మధుబాబు

తంబళ్లపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండగ కార్యక్రమంలో మంజూరైన గోకులాల నిర్మాణాలు పటిష్టంగా ఉండాలని నాణ్యత లోపించరాదని ఉపాధి హామీ ఏపీడీ మధుబాబు హెచ్చరించారు. శనివారం ఆయన ఏపీవో అంజనప్ప, ఈసీ రామన్నతో కలిసి తంబళ్లపల్లె, గోపిదిన్నె పంచాయతీలలో జరుగుతున్న గోకులాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్మాణానికి సంబంధించి పలు సలహాలు, సూచనలు చేశారు. మండలానికి మంజూరైన 50 గోకులాల నిర్మాణం పనులను త్వరగా ప్రారంభించాలని సూచించారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ శంకర, ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్, వేమ నారాయణ, లోకేష్, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, టీడీపీ నాయకులు ధనశేఖర్, శ్రీనివాసులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా

# పటిష్ట చర్యలు చేపట్టాలి

: రెవెన్యూ సిబ్బందికి సూచించిన ఆర్డీవో చంద్రమోహన్




బద్వేలు, నవంబర్ 23 (ప్రభాతవార్త):

ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా రెవెన్యూ సిబ్బంది పటిష్ట చర్యలు చేపట్టాలని ఆర్డీవో చంద్రమోహన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో మునిసిపల్ కమీషనర్, బద్వేల్, గోపవరం తహసీల్దార్లు,మరియు రెవెన్యూ సిబ్బంది,పురపాలక సంఘంలోని సెక్రటరీలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా చూడాలని ,.ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవ్వడంలో సిబ్బంది పాత్ర వున్నట్లు తేలితే చర్యలు తీసుకుంటాం అన్నారు. బద్వేల్ డివిజనల్ పరిధిలో కుంటలు, చెరువులు, పోరంబోకు భూములు,వంక పోరంబోకు భూములు,హౌసింగ్ లేఔట్ లాలోని ఓపెన్ స్పేస్‌లు ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బద్వేల్ డివిజన్ లో రోడ్డుకు అడ్డంగా నిర్మాణాలు,రోడ్డు మధ్యలో బంకులు,తాత్కాలిక నిర్మాణాలు, స్టెప్స్, డ్రైనేజ్‌లను ఆక్రమించడం, ముందుకు రేకులు వేసుకోవడం వంటివి చేపట్టరాదన్నారు. అలా చేపడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్ర మోహన్ తో పాటు,బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, బద్వేల్ తహశీల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు, గోపవరం తహశీల్దార్ త్రిభువన్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది,పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# వల్లెల వారిపల్లెలో వైభవోపేతంగా కోటి దీపోత్సవం

గోపవరం, నవంబర్23 (ప్రభాతవార్త):

మండలంలోని వల్లెలవారిపల్లె స్వయంభు లక్ష్మీనరసింహా ఆలయంలో శనివారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8.30 గంటలవరకు భక్తులు పాల్గొని కోటి దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గురించి ముందుగానే భక్తులకు తెలియడంతో తమ భక్తిని చాటుకుంటూ సుమారు 1000కి పైగా భక్తులు కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు. కోటి దీపాల పూజా సామాగ్రిని బద్వేలులోని విజయాస్టోర్ అధినేత సముద్రాల విజయ్‌కుమార్, సతీమణి అమృతవల్లి దంపతులు అందించారు. దీంతో భక్తులందరూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోనిచుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు వేలాదిగా తరలివచ్చి హర హర మహదేవ, శంభోశివ నామస్మరణలు చేస్తూ తమ భక్తిని చాటుకున్నారు. అలాగే ఈ కోటి దీపోత్సవ అలంకరణకు తిరుమల సప్లయర్స్ కొండా వెంకటరమణారెడ్డి,సతీమణి సిద్దేశ్వరి దంపతులు సహకరించారు. ముందుగా ఆలయంలోని శివలింగానికి రుద్రాభిషేకం, మహన్యాస పూర్వాబిషేకంఅత్యంత వైభవంగా నిర్వహించారు. శివునికి ఎంతో ప్రీతిపాత్రమైన ఈ మాసంలో చేసే పూజల వలన తమకు ఎంతో పుణ్యం వస్తుందని పురాణాలు చెబుతున్నాయి.ఈ కార్యక్రమం తంగి సత్యనారాయణశర్మ ప్రవచనంతో ప్రారంభమైంది. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆలయ కమిటి వారు తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. పై కార్యక్రమాలన్ని పూజారి పెంచలయ్య ఆధ్వర్యంలో జరిగాయి. లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు: మండలంలోని వల్లెలవారిపల్లె గ్రామంలో వెలసిన స్వయంభు లక్ష్మీనరసింహస్వామిదేవస్థానం నందు కార్తీకమాసం ప్రారంభం శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వేకువ జామునుంచే భక్తులు వచ్చారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా తులసి ఆకులఅలంకారం నిర్వహించడం జరిగింది. అనంతం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి బండాలపల్లె సుబ్బారెడ్డి, సతీమణి పద్మావతమ్మ లు సహకరించారు.





## ప్రధాన రహదారికి పుత్తూరు కట్లు

- గుంతలకు మరమ్మతులు చేయిస్తున్న నాయకులు

ఓబులవారిపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త:

కడప-చెన్నై ప్రధాన రహదారి ఓబులవారిపల్లి పుల్లంపేట సరిహద్దులైన రెడ్డిపల్లి గ్రామం వద్ద ప్రధాని రహదారిలో శనివారం ప్రధాన రహదారికి పుత్తూరు కట్లు కట్టినట్లు రహదారిలో అక్కడక్కడ ప్యాచ్‌లు, బాక్సు ల్లాగా తారు వేసి మరమ్మతులు చేపడుతున్నారు. మరోపక్క అధికంగా గొంతులో ఉండడం చోట మరిచి గుంతలు పూడ్చి కార్యక్రమం చేపట్టారు. అంతేకాకుండా ప్రధాన రహదారికి మోక్షం వచ్చినట్లు అక్కడక్కడ తారు రోడ్డుతో మరమ్మతు పనులు చేసి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యార్థంగా చేస్తున్నారు. మరో పక్క రోడ్డు మరమ్మతు పనులు కోడూరు ప్రాంతాల్లో సెట్టిగుంట, మామండూరు గ్రామాల సమీపంలో అడుగులోతు గుంతలు ఉండి ప్రమాదాలకు గురవుతున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు నాయకులు చొరవ చూపి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని అటు ప్రయాణికులు ఇటు ప్రజలు కోరుతున్నారు. రోడ్డు పనులు చేసేటప్పుడు పలు వాహనాలు నిలిచిపోవడంతో ముందు జాగ్రత్త చర్యలు పాటించినందు వల్ల హైవే రోడ్డు వాహనాలు వెళ్లేందుకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. కనీసం అక్కడ పరిరక్షణ పర్యవేక్షణ లోపం కనిపిస్తున్న రూపంతో ప్రజలు మరమ్మతులు చేపట్టాలని అలాగే వన్ వీ ట్రాఫిక్ లేకుండా చర్యలు తీసుకునేలా అధికారులు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# 40 కుటుంబాలు తెదేపాలో చేరిక

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సుగవాసి



సుండుపల్లి,నవంబర్ 23, ప్రభాతవార్త:
వైసిపి నుండి రాయవరంకు చెందిన 40 కుటుంబాలు టిడిపిలోకి చేరినట్లు టిడిపి రాజంపేట ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమయంలో నూతనంగా పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనను మెచ్చి రాయవరం కు చెందిన సయ్యద్ ఫాజిల్ తోపాటు 40 మైనార్టీ కుటుంబాలు పార్టీలో చేరడం సంతోషదాయకమన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, టిడిపి సీనియర్ నాయకులు చప్పిడి రమేష్ నాయుడు, యూనియన్ భాషా, మేకల మహబూబ్ బాషా, ఆనంద్ నాయక్ ,టి రాజగోపాల్ ,కంచన రెడ్డయ్య, రమణ, ఫయాజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28 న కోడూరులో జాబ్ మేళా

రైల్వేకోడూరు అర్బన్, నవంబర్ 23,ప్రభాతవార్త:
ఈనెల 28న రైల్వే కోడూరు పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ జిల్లా ఉపాధి కార్యాలయం వారు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు అన్నమయ్య జిల్లా ఉపాధి అధికారి ఏ సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా 28 న గురువారం ఉదయం 10 గంటలకు గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ డాక్టర్ గిరిజన హాస్పిటల్ రోడ్డు నందు ప్రముఖ కంపెనీలతో విద్యా మేల జరుగుతుందని తెలిపారు ఈ మేళాలో అమర్ రాజా గ్రూపు కంపెనీ నందు టాటా క్యాపిటల్ కంపెనీ నందు సేల్స్ రిప్రజెంటేటివ్ మిషన్ ఆపరేటర్లు బ్యాంకు మేనేజర్ జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. ఈ కంపెనీలలోవివిధ హోదాలలో పనిచేయుటకు18 నుంచి30 సంవత్సరాల లోపు అర్హతలు పొంది ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ, పీజీ అర్హతలు పొందిన అభ్యర్థులు వారి విద్య అర్హతల ధ్రువ పత్రాలతో పాటు ఫొటోస్ తీసుకుని జాబ్ మేళాకు హాజరు కావాలన్నారు. ఆసక్తిగల మహిళా, పురుష నిరుద్యోగ అభ్యర్థులు ఉద్యోగ మేళా లోతమ అర్హతకు తగ్గపై వేటు ఉద్యోగం పొంద వలనని ఎంపికైన అభ్యర్థులకు నెలకు పదివేల నుంచి 20వేల వరకు హోదాను బట్టి జీతం పొందగలరని తెలిపారు.

## విద్యార్థుల్లో ఆలోచనా దృక్పథాన్ని

# పెంపొందించేందుకు ఇండస్ట్రీయల్ ఎగ్జిబిషన్



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 23, ప్రభాతవార్త :
విద్యార్థుల్లో ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇండస్ట్రీయల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని రవీంద్ర హైస్కూల్ వ్యవస్థాపకుడు పల్లేటి ప్రభాకరరెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులతో ఇండస్ట్రీయల్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆలోచనా దృక్పదాన్ని పెంపొందించేందుకు, పారిశ్రామిక నైపుణ్యాలను అభివృద్ధి చేసేందకు ఈ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని సూచించారు. 4 నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు రూపొందించిన ఇటుకలు, సిమెంట్, సెంటు, సబ్బులు, బిస్కెట్స్, చాక్లెట్స్, దూప్స్టిక్స్, అగరబత్తీలు, నెయిర్ పాలిష్, పేపర్ రీ సైక్లింగ్ తదితర 139 నమూనాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తిగా ఈ నమూనాలను తిలకించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పల్లేటి విష్ణు కుమార్రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఖాదర్ వలి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పట్టా భూమిని

# ఇంటి పట్టాలకు కేటాయించాలి

చిట్వేలి, నవంబర్ 23, ప్రభాతవార్త:
మండల పరిధిలోని తుమ్మ చెట్ల పల్లి గ్రామంలో నకిలీ పట్టాలతో ఓ వ్యక్తి ఆధీనంలో ఉన్న సుమారు నాలుగు ఎకరాల భూమిని, తమకు ఇంటి స్థలాలకు కేటాయించాలని సంబంధిత గ్రామ దళితులు కోరారు.



శనివారం రెవిన్యూ కార్యాలయ ప్రాంగణంలో సదరు గ్రామ దళితులు మాట్లాడుతూ ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు సమగ్ర వివరణతో కూడిన సమాచారంతో ఫిర్యాదు చేసినట్లు వారన్నారు. ఓ అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి నకిలీ డాక్యుమెంట్లతో 877/బి 10 మరియు బి 11 సర్వే నెంబర్లతో ఉన్న 3:90 సెట్ల భూమిని కాజేసారన్నారు. కుటుంబ జనాభా పెరుగుతున్న నేపద్యంలో నూతన ఇంటి నిర్మాణాలు చేపట్టడానికి సదరు ప్రభుత్వ భూమిని దళితులమైన తమకు ఇంటి స్థలాలకు కేటాయించాలని కోరారు. ఈ విషయంపై స్థానిక రెవిన్యూ మరియు పోలీస్ శాఖలను పలు మార్లు కలిసిన ఫలితం లేదని బాధిత దళితులు వాపోయారు. కాగా ఈ విషయంపై మండల రెవిన్యూ అధికారి మోహనకృష్ణ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సంబంధిత వివాదాస్పద భూమిని పరిశీలించామన్నారు. ఈ భూమిపై కేసు కోర్టులో ఉన్నదని ఫలితం వెలువడిన వెంటనే చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో తెలియపరిచారు.

# రాష్ట్రంలోనే ఫస్ట్ రాజంపేట : మేడా

రాజంపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :
తెలుగుదేశం సభ్యత్వ నమోదులో 80వేల సభ్యత్వాలు చేసి రాష్ట్రంలోనే రాజంపేట నియోజకవర్గం తొలి స్థానంలో నిలిచిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రాజంపేట బైపాస్‌లోని తన కార్యాలయం వద్ద శనివారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పోటా పోటీగా సభ్యత్వాలు చేసి 80వేలకు చేరుకొని రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మొదటి స్థానంలో నిలపడం జరిగిందన్నారు. అదేవిధంగానే రాజంపేట పార్లమెంట్ స్థాయి లో కూడా ఇప్పటి వరకు 2.30లక్షల సభ్యత్వాలను నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలిన సభ్యత్వాలను కూడా తొందరలో పూర్తి చేసి రాజంపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల కంటే ముందు లక్ష సభ్యత్వాలను దాటించి రాజంపేట ఘనతను రాష్ట్రంలోనే సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంమలో నాగిరెడ్డిపల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణతో పాటు అనేక మంది ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.



### సిమెంటు రోడ్ల పనులను పరిశీలించిన పంచాయతీ రాజ్ డీఈ

కలికిరి, నవంబరు 23, ప్రభాతవార్త:



కలికిరి–కలకడ మండలాల్లో పల్లె పండగ కార్యక్రమాల్లో ప్రభుత్వం మంజూరు చేసిననిధులతో గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న సిమెంటు రోడ్ల పనులను పంచాయతీరాజ్ డీఈ మధుసూదన పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతపై ఆరా తీశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రోడ్ల పనులలో నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీరాజ్ ఏఈ, ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు డీఈ సూచించారు. మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ, పాత హరిజనవాడలో పల్లె పండగ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.4లక్షల నిధులను మంజూరు చేసింది. ఆ నిధులతో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో రోడ్ల పనులను పూర్తి చేశారు. ఆ పనులను పంచాయతీరాజ్ డీఈ మధుసూదన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి ఏఈ అబీద్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రశాంతి, అధికారులు పాల్గొన్నారు.

# కలికిరి క్రాస్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారం

కలికిరి, నవంబరు 23, ప్రభాతవార్త:



కలికిరి క్రాస్ 4 రోడ్ల కూడలిలో కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి చొరవతో ట్రాఫిక్ సమస్య పరిష్కారమైంది. కలికిరి మండల కేంద్రంలో పలు విద్యా సంస్థలు ఉండడంతో కలికిరి క్రాస్ 4 రోడ్ల కూడలి నిత్యం రద్దీగా ఉంటుంది. సమస్యను దృష్టిలో ఉంచుకొని సీఐ ప్రతినిత్యం తన పోలీసు సిబ్బందితో కలికిరి క్రాస్‌లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేలా ఆదేశించారు. దీంతో సీఐ పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది ట్రాఫిక్ విధులు నిర్వహించి ఇటు విద్యార్థులకు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించడంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారమైంది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రాజా, జిలానీబాషా, హోంగార్డు రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న కలికిరికి మాజీ సీఎం రాక

కలికిరి, నవంబరు 23, ప్రభాతవార్త:
ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఈ నెల 25వ తేదీ కలికిరికి విచ్చేస్తున్నట్లు మాజీ సీఎం వ్యక్తిగత కార్యదర్శి కృష్ణప్ప తెలిపారు. సోమవారం ఉదయం హైదరాబాదులో బయలుదేరి బెంగళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకొని అక్కడి నుంచి రోడ్డు మార్గాన కలికిరి విచ్చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాజీ సీఎంకు స్వాగతం పలికేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధమవుతున్నారు. 26న కలికిరి మండల కేంద్రంలో జరిగే వివిధ కార్యక్రమాలకు మాజీ సీఎం హాజరవుతారని అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో సమవేశం కానున్నట్లు కృష్ణప్ప పేర్కొన్నారు.

# ముందస్తు జాతీయ లోక్ అదాలత్ సమావేశం

కడప లీగల్, నవంబరు 23, ప్రభాతవార్త:
జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్‌లు ఎక్సైజ్ ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో శనివారం జాతీయ లోక్ అదాలత్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా డిసెంబరు 14న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో ఎక్సైజ్ కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ జిల్లా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రవికుమార్, అన్నమయ్య జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి మధుసూదన్ పాల్గొన్నారు.

# పంటకు బీమా చేయండి.. రక్షణ కవచం పొందండి

సిద్దవటం, నవంబరు 23, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన సిద్దవటం వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతుల పంటలకు బీమా చేయించి రక్షణ కవచం పొందాలని కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ వ్యవసాయ సహాయ సంచాలకులు నాగరాజు శనివారం మాట్లాడుతూ పంటల బీమా పథకం, ప్రధానమంత్రి, పసల్ బీమా యోజన ఏపీ మరియు భారత ప్రభుత్వం, ప్రభుత్వాలు సంయుక్తంగా అమలుపరిచిందని పంటల బీమా పథకం ముఖ్య ఉద్దేశం. తుపానులు, కరవు అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి, నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందించడం వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టం అంచనా వేసి బీమా పరిహారం అందించడం ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తే నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ బీమా పథకంలో చేరడానికి అర్హులని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్, ఏవో రమేష్‌రెడ్డి, రైతు సేవ సహాయకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

సిద్దవటం, నవంబరు 23, ప్రభాతవార్త:



మండలంలోని పెన్నానది పరివాహక ప్రాంతాల నుంచి ప్రతినిత్యం బద్వేలుకు ఇసుక తరలిస్తూ అక్రమ ఇసుక దందా వ్యవహారం గుట్టు రట్టయింది. సిద్దవటంలోని గాండ్లపాలెం, పెన్నానది నుంచి బద్వేలుకు ఇసుక తరలిస్తుండగా రాబడిన సమాచారం మేరకు శనివారం ఇసుక అక్రమ రవాణా చేస్తున్న 2 ట్రాక్టర్లు సిద్దవటం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ అక్రమంగా ఇసుక ట్రాక్టర్ల ద్వారా బద్వేలు తరలిస్తుండగా రెండు వాహనాలను సీజ్ చేశామని మండల తహసీల్దార్‌కు వాహనాలు అప్ప చెబుతామన్నారు. గృహ నిర్మాణాలకు మాత్రమే ఉచితంగా ఇసుక రవాణా చేయాలని దూర ప్రాంతాలకు ఇసుక రవాణా చేయకూడదని ఎస్సై తెలిపారు.

# సిద్దవటం పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ

సిద్దవటం, నవంబరు 23, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన సిద్దవటం పోలీసు స్టేషన్‌ను శనివారం కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల సమస్యను పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని పల్లె ప్రాంతాల్లో ఎటువంటి వివాద సమస్యలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఉండేటట్లు చూడాలని ఉచిత ఇసుక విధానం ఆయా గ్రామాల పరిధి గృహ అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ కృష్ణంరాజు నాయక్, సిద్దవటం, ఒంటిమిట్ట ఎస్సైలు చిరంజీవి, శివప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

మదనపల్లి క్రైమ్, నవంబర్ 23 ప్రభాతవార్త.
కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. విషాదకర సంఘటన మదనపల్లెలో శనివారం సాయంత్రం జరిగింది. వన్ టౌన్ సిఐ ఎరిసావలి కథనం మేరకు.. పట్టణంలోని ఫైర్ స్టేషన్ సమీపంలో కాపురం నివాసమున్న డ్రైవర్ నరేష్ భార్య జ్యోతి(26) కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాధితురాలని వెంటనే స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందింది. సమాచారం అందుకున్న సిఐ, ఎస్ఐలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### ఉయ్యాల మెడకు చెట్టుకుని విద్యార్థి మృతి

ప్రమాదవశాత్తు ఉయ్యాల మెడకు చుట్టుకొని విద్యార్థి మృతి చెందిన సంఘటన మదనపల్లిలో శనివారం చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నక్కలదిన్నెకు చెందిన శంకర కుమారుడు విష్ణువర్ధన్(14) సాయంత్రం పాఠశాల నుంచి వచ్చి ఇంట్లో చీరతో ఏర్పాటుచేసిన ఉయ్యాలను ఊగుతుండగా ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఎస్ఐ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉద్యోగ,ఉపాధ్యాయుల

# సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి




కాశినాయన, నవంబర్ 23 (ప్రభాతవార్త);
ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయు రాష్ట్రఅదనపుప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం లు డిమాండ్ చేశారు. శనివారం పోరుమామిళ్ల లోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, 11వ వేతన సవరణ గడువు ముగిసి 15 నెలలు కావస్తున్నా ఇంత వరకు 12వ వేతన సవరణ ఊసేలేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే ప్రభుత్వం ఉద్యోగుల గోడు వినే అవకాశం ఇవ్వ కుండా కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్నా నేటికీ వారి సమస్యలపై నోరు మెదకపోవడం దారుణమన్నారు ఉపాధ్యాయులు, ఉద్యోగులకు చెల్లించాల్సిన పీఆర్సీ,డిఏ బకాయిలు,జడ్పీపిఎఫ్,ఎపిజిఎల్ఐ లోన్లు మరియు ఫైనల్ పేమెంట్లు,సరెండర్ లీవ్ బిల్లులు అన్నీ కలిపి సుమారు రూ.30 వేల కోట్ల బకాయిలు నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయని, సీపీఎస్ రద్దు హామీ వంటి ప్రధాన అంశాలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. తక్షణమే ఉద్యోగులు ఆర్థిక బకాయిలు చెల్లించి,30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకులు బాలరాజు, కస్తూరి శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గసభ్యులు పుల్లారెడ్డి, గురయ్య, వెంకటరామయ్య, రాజగోపాల్ రెడ్డి, జి.శ్రీనివాసులు, అబ్దుల్ ఉసేన్, మండలశాఖల ప్రధానబాధ్యులు రవీంద్రబాబు, వెంకటారెడ్డి, జయరామిరెడ్డి, బి.శ్రీనివాసులు, కార్యవర్గసభ్యులు పిచ్చయ్య, పీర్ భాష, కె.గురయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు అమ్మవారి ఆలయంలో చండీ హోమం

వాల్మీకిపురం, నవంబరు 23 ప్రభాతవార్తః
పట్టణంలోని బజారు వీధిలో వెలసిన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం నిర్మాణం జరిగి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నేడు ఆదివారం దాత మోహన్‌రావు ఆధ్వర్యంలో చండీహోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శివాస్వామి, ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు చండీహోమం ప్రారంభమవుతుందని మధ్యాహ్నం 12 గంటలకు మహాపూర్ణాహుతి కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ఆర్యవైశ్యులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# మల్లయ్యకొండలో వాచ్ టవర్‌తో పర్యాటక శోభ

తంబళ్లపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంనరదం సమీపంలోని మల్లయ్య కొండలో వాచ్ టవర్ నిర్మా ణం జరిగితే మల్లయ్యకొండ పర్యాటక శోభతో విరాజిల్లు తోందని జగన్నాథ్‌సింగ్ అభిప్రాయపడ్డారు. శనివారం ఆయన మల్లయ్య కొండలో మ హాశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కొండ లోని గౌరమ్మ కుప్ప వ్యూ పాయింట్ వద్ద వాచ్ టవర్ నిర్మాణానికి సంబం ధించి మెట్ల రహదారి, విద్యుత్తు, నీటిసౌకర్యంపై ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వాచ్ టవర్ నిర్మాణంతో అడవుల సంరక్షణకు రక్ష ణ కవచంగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో మల్లయ్యకొండ అటవీ ప్రాంతం విస్తృతంగా అభివృద్ధి చెంది పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోగలదని అభిప్రా యం వ్యక్తం చేశారు. అడవులలో వన్యప్రాణుల సంరక్షణ, విలువైన వృక్ష సం పదను కాపాడడంలో ఫారెస్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిం చారు. ఆయన వెంట ఫారెస్టు అధికారులు రెడ్డి వరప్రసాద్, రామరాజు, దేవా దాయశాఖ రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ నేత సుబ్బరామిరెడ్డి మరణం



# పట్ల మాజీ ఎమ్మెల్యే మేడా సంతాపం

రాజంపేట అర్బన్, నవంబర్ 23, ప్రభాతవార్త:
రాజంపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్, సహకార శాఖ డైరెక్టర్‌గా లాయర్ సుబ్బరామిరెడ్డి మరణం ఎంతో బాధగా ఉందని మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ఎల్లటూరి శ్రీనివాసరాజు సంతాపం వ్యక్తం చేశారు. సుబ్బరామిరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. సుబ్బరామిరెడ్డి తనయుడు కటారు నాగార్జున రెడ్డిని కుటుంబ సభ్యులను వారు ఓదార్చారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వెంకటరమణా రెడ్డి, పసుపులేటి సుధాకర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు రాము యాదవ్, దొంకా సూరి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు జీలాని బాష, వెంకటరెడ్డితో పాటు పలువురు టీడీపీ, వైసీపీ, జనసేన నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొని సుబ్బరామిరెడ్డికి అశ్రు నయనాలతో అంతిమ వీడ్కోలు పలికారు.



# రీ సర్వే సమస్యలను పరిష్కరించాలి

దువ్వూరు, నవంబర్ 23, ప్రభాతవార్త:
ఇటీవల ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో జరిగిన భూ రీ సర్వే జరిగిన కార్యక్రమంలో భాగంగా రైతుల సమస్యలపై గ్రామ సభలు నిర్వహించామని ఆ సభల్లో వచ్చిన రీ సర్వే సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల తహసీల్దార్ ఇక్బాల్ బాష అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రెవెన్యూ సమస్యలపై వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భూ రీ సర్వేలో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించి వాటిని పరిష్కరించాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే తిరిగి కొలతలు వేసి రైతులకు ఆన్‌లైన్‌లో కూడ సరిచేసే విధంగా చూడాలన్నారు. అలాగే కేసీ కాలువ పరిధిలో నీటి పన్ను, ఇతర రెవెన్యూ అంశాలపై చర్చిం

## కార్తీకమాసం సందర్భంగా

# స్వామివారికి ప్రత్యేక పూజలు





బద్వేలు అర్బన్, నవంబర్ 23 (ప్రభాతవార్త):
కార్తీకమాసం సందర్భంగా నెల్లూరు రోడ్డులోని శ్రీదేవిభూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి ,ఈవోల ఆధ్వర్యంలో తెల్లవారుజామునుంచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులచే కార్తీక దీపాలు వెలిగించారు. స్వామివారిని దర్శించుకుభక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన మున్సిపల్ కమిషనర్ వాకమళ్ల నరసింహారెడ్డికి ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకట రామిరెడ్డి స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందించిఅలాగే శాలువాతో సత్కరించారు.

శ్రీ వారికి విశేష పూజలు : పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి అభిషేకం, కుంకుమార్చన, పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 5 సంవత్సరాల నుంచి స్వామివారి అభిషేకానికి పాలు, పెరుగు నిరంతరాయంగా అందిస్తూ సహకరిస్తున్నసాయిరాం దొడ్లడైరీ పార్లర్ పాపిశెట్టి వీరాంజనేయులు కుటుంభ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# పంటల బీమా పథకాన్ని వినియోగించుకోండి

దువ్వూరు, నవంబర్ 23, ప్రభాతవార్త:



రబీ సీజన్‌కు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పంటల భీమా పథకాన్ని వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. శనివారం దువ్వూరులోని రైతు సేవా కేంద్రంలో పంటలభీమాపై గ్రామాల్లో పని చేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ శిక్షణలో ఆయన మాట్లాడుతూ రబీలో తుఫాన్, కరువు, అకాల వర్షాలు వల్ల పంట దిగుబడి, నష్ట పోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు అలాగే వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి భీమా పరిహారం చెల్లించడం దీని యొక్క ఉద్దేశం అన్నారు. దువ్వూరు మండలంలో కడప జిల్లాలో వివిధ రకాల పంటలకు ఈ సౌకర్యాన్ని కల్పించారని అందులో దువ్వూరు మండలంలో వేరుశనగ, నువ్వులు, పెసలు, జొన్న, మినుము, వరి, ప్రొద్దుతిరుగుడు, శనగ పంటలకు భీమా సౌకర్యాన్ని కల్పించారని రైతులు ఈ పంటలకు సంబంధించి ప్రీమియం డబ్బులను బ్యాంక్ ద్వారా చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని మండల రైతులు వినియోగించుకోవాలని తెలిపారు.

# ఎమ్మెల్సీకి సన్మానం

పులివెందుల రూరల్, నవంబరు 23, ప్రభాతవార్త ః



పులివెందులలోని తన నివాసంలో ఉన్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమశాఖ అధికారి, వసతి గృహ సంక్షేమ అధికారులు కలిసి ఆయనను ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంలోని బీసీ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్సీ శాసనమండలిలో ప్రస్తావించి, మంత్రి దోలా బాల వీరాంజనేయస్వామి దృష్టికి తీసుకువెళ్లి రూ.కోటి నిధులు మంజూరు చేయించారు. దీంతో అధికారులు ఆయనను కలిసి సన్మానించారు.

# మండల సమైక్య సమావేశం

కమలాపురం, నవంబరు 23, ప్రభాతవార్త:



కమలాపురం మండల సమాఖ్య సమావేశ మందిరంలో మండల సమాఖ్య ఓబీలు, ఈసీ మెంబర్లు మరియు గ్రామ సమాఖ్య సహాయ సేవకురాళ్లతో అత్యవసర సమావేశం ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ డీఆర్డీ ఆనంద్ నాయక్ హాజరుకావడం జరిగింది. ఈ సమావేశంలో పీడీ మాట్లాడుతూ మండల మహిళా మార్ట్ ఏర్పాటు గురించి సభ్యుల యొక్క ఆర్థిక ఆదాయ జీవనోపాధి ప్రణాళిక సర్వే ఓపెన్ నెట్ వర్క్ డిజిటల్ కామర్స్ వివిధ విభాగాల నుంచి రుణం తీసుకొని ఏయే కార్యక్రమాలు చేస్తున్నారని వారితో మాట్లాడడం జరిగింది. అదే విధంగా సీసీలను సమీక్ష చేయడం జరిగింది. 25వ తేదీ జెండర్, ర్యాలీ సదస్సు ప్రారంభించడానికి సన్నాహాలు, ఏర్పాటు గురించి జిల్లా కలెక్టర్ చేపట్టిన పల్లె నిద్ర కార్యక్రమాల గురించి ముందస్తుగా గ్రామ స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు అవగాహన సంఘ సభ్యులకు శిక్షణ, మొదలగు అంశాలపై సిబ్బంది అందరికీ స్పష్టంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీపీఎం ఎ.ప్రసాద్ రాజు, సీసీలు, ఈసీలు, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంప్

పెండ్లిమర్రి, నవంబరు 23, ప్రభాతవార్త:



నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చౌటపల్లి గ్రామంలో డా.వినయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మలేరియా అధికారి మనోరమ గారు సందర్శించి జ్వరాలు ఉన్న వారిని పరామర్శించి జ్వరాలు రాకుండా ఉండాలంటే ప్రతి శుక్రవారం ఇంట్లో ఉన్న తొట్లు, బాణలు, కూలర్లు, టైర్లు శుభ్రం చేసుకుంటూ ఉండాలని దోమ తెరలు వాడాలని సాయంత్రం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మనోరమ మేడంతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ముజీర్, పంచాయతీ కార్యదర్శి గంగులయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ మురళీ, శంకర్‌రెడ్డి, ఎంపీహెచ్ఈవో రామప్రతాప్, ఎంపీహెచ్ఈవో సరోజిని, సీహెచ్ఓ ఏఎన్ఎం సంధ్య, హెల్త్ అసిస్టెంట్ సుబ్బరామయ్య, సుబ్బయ్య, ఆశాలు, శకుంతల శాంతమ్మ, వెంకట సుబ్బమ్మ, లక్ష్మీదేవి, భాగ్యమ్మ, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రూ.7లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

పెండ్లిమర్రి, నవంబరు 23, ప్రభాతవార్త:
పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లె గ్రామ పంచాయతీ వేయినూతుల కోన శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నందు రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ నిధుల నుంచి రూ.7లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణం చెర్లోపల్లి సర్పంచ్ సంగటి గంగిరెడ్డి ప్రారంభించడం జరిగింది. కోటగాళ్ల గంగిరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి వీరవు లక్ష్మీపతి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, లక్ష్మిరెడ్డి, బత్తిన నాగమల్లారెడ్డి, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

# తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం

సిద్దవటం, నవంబరు 23, ప్రభాతవార్త:
టీడీపీ సభ్యత్వ నమోదులో రాజంపేట నియోజకవర్గం దాదాపు 80వేల సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగడం హర్షించదగ్గ విషయమని తెదేపా కార్యకర్తలు పట్టుదల కృషివల్లే సాధ్యమైందని తెదేపా నేత రాజా రాం అన్నారు. శనివారం వారి స్వగృహంలో మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అన్ని మండలాల్లో విస్తృతంగా జరుగుతోందన్నారు.

## పోస్టాఫీసులో అకౌంట్ తప్పనసరి కాదు

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్



అధికారులతో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

**మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త :**

సంక్షేమ పథకాలకు సంబంధించి సబ్సిడీ అమౌంట్‌కు గానూ పోస్టాఫీసులో అకౌంట్ తప్పనిసరి కాదని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. గత వారం రోజులుగా నియోజకవర్గ ప్రజలు పోస్టాఫీసులో అకౌంట్ ఓపెన్ చేసుకునేందుకే పెద్దసంఖ్యలో తరలి వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకొన్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ పోస్టాఫీసు వద్దకు వెళ్ళి సూపరిండెంట్ నీలమ, హెడ్‌పోస్టుమాస్టర్ సునందలను విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి పోస్టాఫీసులో ఖాతా తప్పనిసరిగా తెరుచుకోవాలంటూ ఎలా చెబుతారని వారిని ప్రశ్నించారు. దీనిపై స్పందించి వారు మాట్లాడుతూ దీపం-2 పథకం సబ్సిడీ డబ్బులు పోస్టాఫీసు అకౌంట్‌లోనే పడుతుందంటూ తాము ఎవ్వరికి చెప్పలేదన్నారు. పోస్టాఫీసులో అకౌంట్ తప్పనిసరి అంటూ వచ్చిన సమాచారం పూర్తిగా అవాస్థవం అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇకపై నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయన్నారు. ఇదివరకు మీ బ్యాంకు ఖాతాలకు అధార్ సీడింగ్, ఎన్‌పిసిఐ లింకేజి లేనియడల ఐపిపిబి ఖాతాను చేసుకోవాలన్నారు. ఐపిపిబి ఖాతాలో ఆధార్ సీడిండ్, ఎంపిసిఐ లింకేజి అకౌంట్ ఓపెనింగ్‌తో జరుగుతుందని వివరణ ఇచ్చారు.

## ఈనెల 26న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### ఏఐటియుసి నాయకులు

**మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ఈనెల 26న జిల్లా కలెక్టరేట్ నందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఏఐటియుసి కార్యాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక, రైతు సంఘాల పిలుపులో భాగంగా ఈ ధర్నాను చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నాకు జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మస్తాన్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు నిర్ణయించి అమలు చేయాలన్నారు. కార్మిక సమస్యలను గుర్తించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, వృధ్విరాజ్, గంగులప్ప, నరసింహులు, ఓబులేసు, శేఖర్, మధు, వంశీ పాల్గొన్నారు.

## జాతీయ కాపుసంఘం జిల్లా అధ్యక్షునిగా సీతారామ్‌బాబు

**కురబలకోట, నవంబర్ 23 ప్రభాతవార్త :**



జాతీయ కాపుసంఘం అన్నమయ్యజిల్లా అధ్యక్షునిగా శెట్టి సీతారామ్‌బాబును నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కురబలకోట మండలం అంగల్లు గ్రామానికి చెందిన ఎస్.సీతారామ్‌బాబును నియమిస్తూ జాతీయ కాపుసంఘం వ్యవస్థాపకులు, అధ్యక్షులు కర్ణ మురళీక్రిష్ణనాయుడు నియామకపు ఉత్తర్వులు పంపారు. కాపు(బలిజ) కులస్థులకు ఎల్లవేలలా అందుబాటులో ఉండి సంక్షేమానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా సీతారామ్‌బాబు మాట్లాడుతూ అందుబాటులో ఉండి బలిజ కులస్థుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి కృషిచేస్తానన్నారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విశ్వం విద్యార్థుల ప్రతిభ



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కురబలకోట, నవంబర్ 23 ప్రభాతవార్త :**

అంగళ్ళుకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన గ్రాడ్స్ టెక్నాలజీస్ కంపెనీ బిటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.రమణారెడ్డి తెలిపారు. ఈ ఇంటర్వ్యూల్లో 65మంది విద్యార్థులు పాల్గొనగా 13మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్లేస్‌మెంటు అఫీసర్ కేథార్‌గౌరవ్ తెలిపారు. వీరికి ఎడాదికి గరిష్టంగా రూ.3.50లక్షలు వేతనం లభిస్తుందని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మెన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్, కంపెనీ సిఈఓ శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.

## విద్యార్థులు లక్ష్య సాధన కోసం కృషిచేయాలి

**కురబలకోట, నవంబర్ 23 ప్రభాతవార్త :**



విద్యార్థులు లక్షసాధనకోసం కృషిచేయాలని ముఖ్య అతిథి డాక్టర్ నల్లబాల కళ్యాణ్ అన్నారు. శనివారం మిట్స్ కళాశాలలో ఎంసిఏ విభాగం వారు ఎంట్రీప్రైన్యూల్ షిప్ డెవలప్‌మెంటు సెల్ ఆధ్వర్యంలో బిల్డింగ్ ఎ సక్సస్ కెరియర్ యాన్ ఎంట్రీ ప్రైన్యూర్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి పారిశ్రామికవేత్తగా ఎదగడానికి మెలకువలను వివరించారు. పరిశ్రమలను అభివృద్ది చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నాయని తెలిపారు. ఈ దశగా విద్యార్థులు ఏ విధంగా అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కల్పన, విభాగాదిపతి నవీన్‌కుమార్, కవిత, డాక్టర్ సి.శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగాలు పక్కాగా నిర్వహించాలి

**గాలివీడు, నవంబర్ 23(ప్రభాతవార్త):**



ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు సంబంధించి పంటకోత ప్రయోగాలు పక్కాగా నిర్వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ సూచించారు. శనివారం మండలంలోని నూలివీడు గ్రామంలో వరి పంటలో క్రాఫ్ కటింగ్ ఎక్స్‌పెరిమెంట్ సూపర్‌వైజర్‌గా నియమితులైన జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్ క్షేత్రస్థాయిలో వెళ్లి క్రాఫ్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్‌ని తనిఖీ చేసి దిగుబడిని లెక్కించడం విధానాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగైన పంటల దిగుబడిని తెలుసుకునేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు పంటకోత ప్రయోగాలు పకడ్బంధీగా నిర్వహించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, ప్రణాళిక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన సమయంలోగా ప్రయోగాలు పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగా కొంత విస్తీర్ణం పొలాన్ని కోసి నూర్పిడి చేశారు. వచ్చిన ధాన్యాన్ని తూకం వేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమణారెడ్డి, జేడీఏ కార్యాలయం టెక్నికల్ ఏఓ రమేష్‌రాజు, మండల అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ మణి, వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను కలసిన యల్లటూరు



**రాజంపేట,నవంబర్ 23,ప్రభాత వార్త :**

అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను శనివారం రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు మర్యాద పూర్వకంగా కలెక్టర్ కార్యాలయంలో కలసి శాలువా కప్పి సన్మానించి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన రాజంపేట నియోజకవర్గంలోని పలు అభివృద్ది కార్యక్రమాల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్‌ను కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈయనతో పాటు విశ్రాంతి పోలీసు అధికారి కడిమెళ్ల శ్రీనివాసరాజు, పవన్ కుమార్, ప్రకాశ్ తదితరులు కలిశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 23 ప్రభాతవార్త:**

25 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 23 మంది లబ్ధిదారులకు శనివారం శాసనసభ్యుడు నంద్యాల వరదరాబాదు రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా వివిధ ఆసుపత్రుల్లో ఆరోగ్యానికి చికిత్స తీసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని పనికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఘంటసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రజా హక్కుల సభను జయప్రదం చేయండి



**గాలివీడు, నవంబర్ 23(ప్రభాతవార్త):**

ఎన్డీఏ కూటమి ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, డిసెంబర్ 4న విజయవాడలో జింఖానా మైదానంలో జరగబోవు ప్రజా హక్కుల సభను విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ కోరారు. శనివారం మండల కేంద్రం నాలుగు రోడ్ల కూడలి వద్ద కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిందన్నారు. కేవలం పింఛన్ల పంపిణీతోనే అభివృద్ధి జరుగుతున్నట్లు భావిస్తున్నారని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఇస్తామని రైతులను మోసం చేశారన్నారు. తల్లికి వందనం అంటూ పంగనామం పెట్టారని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ఊసే లేదని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, 50 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్లు, వాలంటీర్లకు రూ.10 వేలు గౌరవవేతనం అని దగా చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వైఖరికి వ్యతిరేకంగా జరిగే ఛలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి బోదనలు యువతకు ఆదర్శనీయం

**వాల్మీకిపురం, నవంబరు 23 ప్రభాతవార్తః**

సత్యసాయి బోధనలను యువతకు ఆదర్శనీయమని సత్యసాయి సేవా సమితి సభ్యులు జడ్పీటీసీ మాజీ సభ్యులు చింతల శివానందరెడ్డి అన్నారు. సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలను స్థానిక సత్యసాయిసేవా మందిరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయంలో ఉదయం నగర సంకీర్తన, పతాకావిష్కరణ, శివుడికి అభిషేకం, 11 గంటలకు సత్యసాయి వ్రతము, మధ్యాహ్నం 12 గంటలకు నారాయణసేవ (అన్నదానం) సాయంత్రం ఆలయంలో ప్రత్యేక భజన కార్యక్రమం రాత్రి 7గంటలకు ఆధ్యాత్మిక ఉపన్యాసం, 8గంటలకు మహా మంగళహారతితో కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు రమణమూర్తి, విశ్రాంత పీఆర్వో చింతల రెడ్డెప్ప, లీలావతమ్మ,ప్రకాష్, భాస్కర్ పాల్గొన్నారు.



## ప్రతి రైతు పంటల బీమా చేసుకోవాలి

**ముద్దనూరు సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**



మండలంలోని 23 రెవెన్యూ గ్రామాలకు సంబంధించి రబీలో సాగు చేసిన పంటలకు బీమా సౌకర్యం ఉంది అని రైతు సోదరులకు మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం నాడు మాట్లాడుతూ రభిలో సాగు చేసిన ఆయా పంటలకు ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన పథకం క్రింద పంటలకు ఇన్స్యూరెన్స్ ప్రీమియం రైతు వాటా చెల్లించాలని మండల వ్యవసాయ అధికారి కోరారు. రైతులు బ్యాంకులో రభిలో పంట రుణాలు తీసుకున్న రైతులు నేరుగా బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ ను సంప్రదించి సాగు చేసిన ఆయా పంటలకు,పంట ఇన్స్యూరెన్స్ చేసుకోనుటకు అనుమతి పొందిన పంటలకు ప్రీమీయం చెల్లించాలని అన్నారు. మన వై.యస్.ఆర్ కడప జిల్లాకు ఫ్యూచర్ జనరల్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కంపెనీని, దిగుబడి ఆధారిత పంటలకు ఎంపిక చేసారు. మరియు వాతావరణం ఆధారిత పంటలకు ఇఫ్కో కంపెనీ వారికి ప్రీమియం చెల్లించుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది అని తెలిపారు.శనగ పంట గ్రామ యూనిట్ క్రింద పరిగణిస్తారు. అలాగే వేరుశనగ, జొన్న,ప్రొద్దుతిరుగుడు, నువ్వు, వరి, మినుము, మొక్క జొన్న పంటలకు మండల యూనిట్ క్రింద పరిగణిస్తారు.ఉల్లి, పెసర, పంటలను జిల్లా యూనిట్ క్రింద పరిగణిస్తారు. ప్రతి రైతు బ్యాంకులో రుణాలు పొందినప్పుడు తప్పనిసరిగా పంటలకు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పంట రుణాలు తీసుకొని రైతులు అనగా నాన్ లోని రైతులు బయట కామన్ సర్వీస్ సెంటర్ లో గాని,సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ లను సంప్రదించి పంట బీమాకు దరఖాస్తు చేసుకోవాలని .మధ్య వర్తులను, దళారులను నమ్మవద్దని తెలిపారు. రుణాలు తీసుకున్నవారు బ్యాంకులో మాత్రమే చెల్లించాలని కోరారు. ఏదయి నా ఒక చోట మాత్రమే ప్రీమియం చెల్లించాలని రైతులను కోరారు. ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు రైతులకు పంటల బీమా భరోసా ను కల్పిస్తుంది అని తెలిపారు.

## డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కనీస బాధ్యత



**పీలేరు నవంబర్ 22 ప్రభాతవార్త ః**

డ్రైవింగ్ లైసెన్స్ పొందడం తమ కనీస బాధ్యతని వాహనదారులు గుర్తుంచుకోవాలని పీలేరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ కుమారి తెలిపారు. శనివారం పీలేరు ఆర్టీఓ కార్యాలయంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంవిఐ మాట్లాడుతూ వాహన చోదకులు విధిగా లైసెన్స్ పొందాలని అన్నారు. అలాగే రోడ్డు భద్రతా సూత్రాలను కూడా తప్పనిసరి పాటించాలని ఆమె వివరించారు. ద్విచక్ర వాహనాలను హెల్మెట్ ధరించి మాత్రమే నడపాలని, ప్రతి ఒక్కరు తమ భద్రతతో పాటు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల భద్రతను తుంచుకునిబ్ మనసులో ఉంచుకొని రోడ్డు భద్రతలను పాటిస్తూ ప్రశాంత మనసుతో వాహనాలను నడపాలని కోరారు. ప్రమాదం జరిగిన గంటలోపు కాలాన్ని గోల్డెన్ అవర్‌గా భావిస్తారని, ప్రమాదానికి గురైన బాధితులను గుర్తించి, వారిని అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రిలో చేర్చిన వారికి ప్రభుత్వం రూ.5000లు బహుమతిగా అందిస్తుందని వారిని గుడ్ సమరిటన్‌గా గుర్తించి సన్మానించడం కూడా చేస్తారని తెలియజేశారు. తలపుల పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు దగ్గర్లోని ఆసుపత్రికి చేర్చడం అందరూ బాధ్యతగా భావించాలని అన్నారు. ప్రమాదానికి గురైన వ్యక్తి శ్వాస, గుండె చప్పుడును పరిశీలించి అవసరమైతే సిపిఆర్ అందించి వారిని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత కమిటీ సభ్యురాలు డాక్టర్ పివిఎస్ లక్ష్మి, డాక్టర్ రాయల సుధాకర్ రాయలు, ఆటో యూనియన్ అధ్యక్షులు బోదేషావలి, గౌరవాధ్యక్షులు ఆతిక షఫీ, ఆర్టీవో ఆఫీస్ సిబ్బంది, వాహన చోదకులు పాల్గొన్నారు.

## విస్తృతంగా టిడిపి సభ్యత్వ నమోదు



**చిట్వేలి,నవంబర్ 23, ప్రభాతవార్త:**

టిడిపి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా నియోజకవర్గ టిడిపి భాద్యులు ముక్కారూపానంద రెడ్డి ఆదేశాలతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతున్నట్లు మండల యువ నాయకులు కాకర్ల నాగార్జున తెలిపారు. శనివారం సి.కందుల వారి పల్లి పరిధిలోని మిట్టపల్లి, రెడ్డివారిపల్లి గ్రామాలలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నిర్వాహకుడు నాగార్జున మాట్లాడుతూ 5లక్షల ప్రమాద బీమా తో బాధిత కుటుంబానికి టిడిపి పార్టీ భరోసా కల్పించిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనకు మెచ్చి ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదును తీసుకుంటున్నారన్నారు. గడిచిన కొద్ది రోజుల నుంచి 800 సభ్యత్వాలను తన పర్యవేక్షణలో నమోదు చేయించినట్లు కాకర్ల నాగార్జున తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలు రెడ్డయ్య, బుంగటావుల నకుల్, శివ ప్రసాద్, బుంగటావుల సుబ్బారామయ్య తదితరులు పాల్గున్నారు.

## కోటి సభ్యత్వాలతో నిలవబోతున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ : సుగవాసి



**రాజంపేట,నవంబర్ 23,ప్రభాత వార్త :**

రాష్ట్రంలోనే కోటి సభ్యత్వాలతో నిలవబోతున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ యేనని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గం ఇన్‌చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. శనివారం రాష్ట్రంలోనే సభ్యత్వ నమోదులో రాజంపేట మొదటి స్థానంలో నిలిచిన సందర్బంగా శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంభరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మొదటి స్థానంలో సభ్యత్వ నమోదులో రాజంపేట నియోజకవర్గాన్ని నిలపడానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు ఎంతో సహకరించారన్నారు. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఓటమికి ప్రజలు కారణం కాదన్నారు. పార్టీలో ఉన్న ప్రధాన నాయకులే కొంత మంది పార్టీని వెన్నుపోటు పొడిచి అభ్యర్థి ఓటమికి కారణమయ్యారని తెలిపారు. ప్రస్తుతం చేపడుతున్న సభ్యత్వ నమోదు పట్ల ప్రజలు చూపుతున్న ఆదరణ చూస్తుంటే ఓటమికి కారణం పార్టీలోని కొంత మంది ప్రధాన నాయకులేనన్నారు. రామోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటుతుందన్నారు. ఇప్పటి వరకు రాజంపేట నియోజకవర్గంలో 80వేల సభ్యత్వాలు నమోదు చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచామన్నారు. మరి కొద్ది రోజుల్లో లక్ష సభ్యత్వాలను దాటి చంద్రబాబు ఆకాంక్షను నిరవేరుస్తామని తెలిపారు. ఈ సందర్బంగా కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని నాయకులు, కార్యకర్తలు మొదటి స్థానం సభ్యత్వ విజయోత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకుడు మాజీ ఆర్టీసీ జోనల్ చైర్మెన్ ఎద్దుల సెబ్బరాయుడు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ. గీతాంజలీ విధ్యాసంస్థల అధినేత వెంకట్రమణ, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుధాకర్, డాక్టర్ నవీన్, న్యాయవాది సుధాకర్, రమేష్, నాగేశ్, మండల అధ్యక్షురాలు రాజమ్మ, మహిళా నాయకురాలు సునీత, మాజీ అధ్యక్షులు కొండయ్య నాయుడు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ ఏ ప్లెస్ గ్రేడ్

**రాజంపేట,నవంబర్ 23,ప్రభాతవార్త :**



మండలంలోని బోయనపల్లెలో ఉన్న అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ ఏప్లెస్ గ్రేడ్ వచ్చినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌యంవి నారాయణ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ అసిస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (యన్‌ఏఏసి) ఏ ప్లెస్ గ్రేడ్ ఇవ్వడం గర్వించ దగ్గ విషయం అన్నారు. విధ్యా రంగాలలో ఉన్నత ప్రమాణాలు పాటించినందుకే ఈ గౌరవం దక్కిందన్నారు. గుణాత్మక విధ్య, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఆదునిక సౌకర్యాలు, పరిశోధన రంగాలలో నాణ్యతకు నిదర్శనంగా తమ కళాశాల ఉండడం వల్లనే ఈ గ్రేడు వచ్చిందన్నారు. ఈ విజయాన్ని సాధించడానికి తోడ్పడిన డీన్‌ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ యన్ మల్లికార్జున రావు. కోఆర్డినేటర్ అజయ్‌కుమార్ రెడ్డి, అధ్యాపకులు, బోదనేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కళాశాల వ్యవస్థాపకుడు చొప్ప గంగిరెడ్డి మాట్లాడుతూ కళాశాలకు ఏ ప్లెస్ గ్రేడు లభించడం గొప్ప గర్వకారణం అన్నారు. విధ్యా ప్రమాణాలు, విధ్యార్థుల భవిష్యత్తును మొరుగుపరచడంలో ఏ ప్లెస్ గ్రేడు కళాశాల విధేయతకు నిదర్శనం అన్నారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అభిషేక్ రెడ్డి కూడా కళాశాల అభివృద్ది గురించి తెలిపారు. దీంతో కళాశాలలోనే అన్ని విభాగాధిపతులు హర్షం వ్యక్తం చేశారు.

## స్వర్గీయ విభవ్ జ్ఞాపకార్థం ఎంపీపీ ఎస్ మెయిన్ పాఠశాలకు విద్యా సామాగ్రి వితరణ

**యర్రగుంట్ల నవంబర్ 23 ప్రభాతవార్త**



నగరంలోని ముద్దనూరు రోడ్డు మెయిన్ పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు అవసరమగు విద్యాసామాగ్రి వితరణగా అందజేశారు. తన కుమారుడు జ్ఞాపకార్థం తల్లి దండ్రులు సురేష, స్వాతి, యంపిపియస్ మెయిన్ పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రిని వితరణగా అందించడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలు, పెన్సిల్లు, పేనాలు, ఎరేజర్లు, షార్ప్నర్లు మొదలగు విద్యా సామాగ్రిని శ్రీ విభవ్ అమ్మమ్మ, మేనమామ జగదీశ్వర్ లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రామాంజనేయ రెడ్డి, పదవీ విరమణ ఉపాధ్యాయులు సుబ్బి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్వేశ్వరి, పాఠశాల ఉపాధ్యాయులు రమణారెడ్డి, సుధారాణి పాల్గొనడం జరిగింది. గత ఆరు సంవత్సరములుగా విద్యా సామాగ్రిని వితరణ చేయుచున్న స్వర్గీయ శ్రీ విభవ్ తల్లిదండ్రులకు మరియు వారి అమ్మమ్మ, మేనమామలకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.

## పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోండి : ఏఈ

**వీరబల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:**

మండలంలోని ప్రజలు పక్కా గృహాల కోసం తమ గ్రామ సచివాలయాలలో నమోదు చేసుకోవాలని మండల హౌసింగ్ ఏఈ ఎం. వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎవరైతే నూతన పక్కా గృహాల కోసం ఎదురుచూస్తున్నారో వారు భార్య భర్తల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్, జాబ్ కార్డు, కులం, ఉప కులం, సెల్ నెంబరు తీసుకొని వారి వారి సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లాగిన్‌లో వారి యొక్క పేరు నమోదు చేసుకోవాలన్నారు. కావున అర్హులైన ప్రజలు తమ వినతులను సచివాలయంలో ఈ నెల 30వ తేదీ లోగా అందజేయాలని ఆయన తెలిపారు. అర్హులైన వారికి పిఏంవై యు డిమాండ్ ఎంట్రీ 2.0 కింద కొత్త ఇల్లులు 2.50 లక్షలు మంజూరు చేయటానికి ప్రభుత్వము అనుమతి తెలుపడం జరిగిందని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ



**వీరబల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:**

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యా ఆరోగ్య శాఖధికారి కొండయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వారు వార్డునందు పేషంట్లను పరిశీలించి డాక్టర్‌కు, నర్సులకు సూచనలు చేయడం జరిగినది. అలాగే ఆసుపత్రి రికార్డులను మందులను పరిశీలించారు తర్వాత ఓపిలో ఉన్న పేషెంట్లను, వారి వివరాలను సేకరించి డాక్టర్ కు సూచనలు, సలహాలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో పాటు డాక్టర్ విష్ణు, డాక్టర్ జియాఉల్లా, సిహెచ్‌ఓ సుధాకర్, శివయ్య సూపర్వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.

## సిబ్బందిపై మండిపడ్డ జిల్లా పంచాయతీ అధికారి

**వీరబల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త:**



మండలంలోని మట్లి గ్రామపంచాయతీ గ్రామ సచివాలయం మరియు వీరబల్లి గ్రామ సచివాలయాలను జిల్లా పంచాయతీ అధికారి బాలకృష్ణ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేయడమైనది. ఈ తనిఖీ లో స్వర్ణగ్రామ పంచాయతీ, హౌస్ హోల్డ్ మాపింగ్, గురించి ఎన్ని చేశారు, ఎన్ని పెండింగ్ వున్నవని పరిశీలించడమైనది. దాదాపు 100 శాతానికి గాను కేవలం 10 శాతం మాత్రమే జరగడం పట్ల ఆయన సిబ్బందిపై మండిపడ్డారు. ఈనెల 30 తారీఖు లోపు 100 పూర్తి చేయకుంటే వారి పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలో రోజుకు 1000 హౌస్ లు చొప్పున పూర్తి చేయాలన్నారు. కావున ఒక్కొక్క గ్రామపంచాయతీ రోజుకి 100 హౌస్ వర్డ్ మ్యాపింగ్ కి తక్కువ కాకుండా పూర్తి చేయాలన్నారు. ఆ విధంగా చేయని పంచాయతీ లను తనిఖీ చేసి వారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీ లో ఈవోపి ఆర్ డి కె. రామచంద్రా రెడ్డి మరియు వీరబల్లి పంచాయతీ కార్యదర్శి కె వరప్రసాద్ రావు మరియు డిజిటల్ అసిస్టెంట్‌లు, కంప్యూటర్ ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

## నేడు కార్తీక వన మహోత్సవం

**లక్కిరెడ్డిపల్లి : నవంబర్ 23 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాయచోటివేంపల్లి జాతీయ రహదారిలో మర్రిచెట్టు సమీపంలో దాసిరెడ్డి మిట్ట వద్ద నేడు కార్తీక వన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నవ్యాంధ్ర సంఘం సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి బీరంగి బండెన్న స్వామి పీఠాధిపతి పగడాల లక్ష్మీ ప్రతి హాజరుకానున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నవ్యాంధ్ర బలిజ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు దాత్రి వృక్షం వద్ద కార్తిక దీపాలను వెలిగించి తులసి దాత్రి సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి పూజా కార్యక్రమం నిర్వహించి కార్తీక వనసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు వనభోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని బలియా సంఘం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## గ్రామ కమిటీలను బలోపేతం చేయండీ



**పీలేరు, నవంబర్ 23 ప్రభాతవార్త ః**

మహా జననేత ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నూతన గ్రామ మండల కమిటీలు నిర్మాణం వేగవంతంగా జరుగుతోందని అందులో భాగంగానే పీలేరులో కూడా నిర్మాణాలు బలోపేతం చేయాలని ఎంఎస్‌పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు, ఎంఆర్‌పిఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగలు తెలియజేశారు. శనివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం నందు సంయుక్తంగా మాట్లాడుతూ మరింత శక్తిని కూడగట్టుకునేందుకు గ్రామ, మండల స్థాయి నూతన కమిటీలలో యువతకు ప్రాధాన్యత నిస్తూ కమిటీలు నిర్మాణం వేగవంతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాదిగ, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము చిన్న, ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్, కో ఇన్చార్జులు ఎంఎస్‌పి పీలేరు మండల ఇంచార్జ్ నరసింహులు, ఎంఈఎఫ్ నాయకులు సంగీతం రవీశ్వరయ్య, పీలేరు నియోజకవర్గ స్థాయి యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతే దేశానికి వెన్నెముక

పీలేరు నవంబర్ 23 ప్రభాతవార్త ః

సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీలేరులో ఎన్. సి. సి 76వ స్థాం క దినోత్సవం కళాశాల ఎన్. సి .సి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక రక్త నిధి వైద్యాధికారి (బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్) ఏరియా ఆసుపత్రి పీలేరు డాక్టర్ నాగవేణి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్సిసి ద్వారా స్వామి వివేకానంద కోరుకున్నట్లు ఇనుప కండలు ఉక్కు నరాలు లాంటి యువత తయారవుతున్నారని, వారు దేశానికి వెన్నెముక లాంటి వారిని తెలియజేశారు. విద్యార్థులు చదువుతోపాటు శారీరక వ్యాయామం ఆటలు పైన దృష్టి పెట్టి చక్కని దేహ దారుఢ్యం కలిగి ఉండాలన్నారు. ఎన్సిసి దినోత్సవం సందర్భంగా పీలేరు ప్రభుత్వ రక్తనిధికి రక్తదానం చేసిన ఎన్సిసి క్యాడెట్లను కళాశాల విద్యార్థులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్సిసి క్రమశిక్షణకు ఐక్యతకు దేశభక్తికి చిహ్నమని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్సిసి క్యాడెట్లు అనేకమంది భారత సైన్యంలో సైనికులుగా దేశ రక్షణలో భాగమైనందుకు కళాశాల గర్విస్తున్నదని పేర్కొన్నారు. ఎన్సిసి అధికారి డాక్టర్ వెంకటరమణయ్య మాట్లాడుతూ సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసిని ప్రారంభించి 23 సంవత్సరాలు పూర్తయిందని అనేకమంది ఎన్సిసిలో అత్యున్నతమైన సి సర్టిఫికెట్ పొంది ప్రభుత్వ ఉద్యోగులుగా సైని



క అధికారులుగా సైనికులుగా పనిచేస్తూ కళాశాల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేశారని పేర్కొన్నారు. ఎన్సిసి క్యాడెట్లు సామాజిక సేవ అయిన రక్తదానం శ్రమదానం వంటి కార్యక్రమాల్లోనే కాక ఉత్సవాలు జాతరలు ఎన్నికల అప్పుడు పోలీసు వారికి భద్రతా విధుల్లోనూ సహకరిస్తున్నారని తెలియజేశారు. కళాశాల తెలుగు ఆధ్యాపకులు కె . శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జీతం పొందని జవాన్లు ఎన్సిసి క్యాడెట్లని వికసితభారత్ లక్ష్యసాధనలో యువత ముందుండాలని అందునా ఎన్సిసి క్యాడెట్లు యజ్ఞంలో ముఖ్య భూమిక పోషించాలని సూచించారు. ఎన్సిసి దినోత్సవం సందర్భంగా ఎన్ సి సి క్యాడేట్లకు నిర్వహించిన ఆ క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. రక్తదానం చేసిన విద్యార్థులకు వైద్యాధికారి ద్వారా ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి ల్యాబ్‌టెక్నీషియన్ మునాఫ్, క్యాడెట్లు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన, పరిరక్షణపై విద్యార్థినులకు అవగాహన

గాలివీడు, నవంబర్ 23(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని కేజీబీవీ యందు శనివారం పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి, పాఠశాల ప్రిన్సిపల్ నీరజ, అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, పరిరక్షణపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్యవివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాల నిర్మూలనకు టోల్‌ఫ్రీ నెంబర్ 1098కు ఫోన్ చేసి బాల్యవివాహాలు నిర్మూలించాలని తెలిపారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాల్యవివాహాలు జరగడం చాలా బాధాకరమని బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని, సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఐసీడీఎస్ సిబ్బంది బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. 18 సంవత్సరాలలోపు బాలికలకు, 21 సంవత్సరాలలోపు అబ్బాయిలకు వివాహం చేస్తే పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చినా హెల్ప్‌లైన్ నెంబర్ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత



అధికారులకు తెలియజేయాలని తెలిపారు. బాల్య వివాహరం నేరం– చట్టం ప్రకారం శిక్షార్హులు, బాల్య వివాహం చేసిన.. చేసుకున్న ప్రోత్సహించినా రెండేళ్ల జైలు లక్ష రూపాయల జరిమానా అనే నినాదాలతో తల్లిదండ్రుల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు. బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని ఐసీడీఎస్ సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతో పాటు ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సోని, అరుణకుమారి, లక్ష్మీదేవి, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు పంచాయతీలో రూ.కోట్లు అవినీతి

పీలేరు, నవంబరు 23 ప్రభాతవార్తః

జిల్లాలో అతిపెద్దపంచాయతీ అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న పీలేరు పంచాయతీలో రూ.కోట్లు అవినీతి అవకతవకలతో వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. పంచాయతీలో 20 వార్డులు ఉండగా 50వేల జనాభా ఉంది. సరాసరి ఆదాయం ఆర్థిక సంఘాలు గ్రాంట్లు, ప్రత్యేకనిదులు కాకుండా రూ.4 కోట్లు పైబడి ఆదాయం సమకూరుతుంది. ఈక్రమంలో పంచాయతీలో పనిచేయని కార్మికులకు వేతనాలు ఇవ్వడం చేయని పనులకు దొంగ బిల్లులు సష్టించి ప్లానింగ్ అప్రూవల్‌కు భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు విమర్శలు వెల్లువెత్తడంతో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పీలేరు పంచాయతీపై ప్రత్యేక దష్టి పెట్టారు. ఇక్కడ జరుగుతున్న అక్రమాలు విచారణ జరిపించాలని జిల్లా స్థాయి అధికారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా స్థాయి అధికారులు పంచాయతీలో మూడు సంవత్సరాల కాలంలో జరిగిన జమా ఖర్చులపై విచారణ జరిపారు. ఈవిచారణలో ఇద్దరు వైకాపా సర్పంచిలు రెండున్నరేళ్లలో ఏకంగా రూ.1,40, 43,714లు నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు అధికారులు తేల్చారు. ఇంతే కాకుండా పంచాయతీపై గుదిబండ మోపుతూ రూ.మూడు కోట్లు అప్పును మిగిల్చినట్లు అధికారులు తేల్చారు. దీంతో ఇద్దరు సర్పంచిలు చెక్‌పవర్ రద్దు అయి ఖాళీగా కూర్చోవాల్సి వచ్చింది. అధికారులు పని ఈ తతంగంలో వైకాపా సర్పంచిలు హబీబ్‌బాషా, జీనత్‌షఫీలు ఇష్టారీతిన నిధులు ఖర్చు చేసి రూ.కోట్లు అవినీతికి పాల్పడినట్లు అధికారులు తేల్చారు. ఈవ్యవహారంలో అవినీతి సొమ్మును రాబట్టేందుకు ఉన్నతాధికారుల



సైతం వెనుకాడుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ఈకాలంలో ఈఓలు గా పని చేసిన వరప్రసాద్, గఫూర్, రెడ్డిప్రసాద్‌రెడ్డి లను బాధ్యులుగా చేస్తూ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. పంచాయతీలో భారీ స్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడిన సర్పంచిలు హబీబ్‌బాషా, జీనత్‌షఫీలపై ఎటువంటి చర్యలు తీసుకోవడం కానీ, నిధులు రికవరీకి గానీ, ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోవడం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది.

**ఈఓ వివరణ:**

పంచాయతీలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇద్దరు సర్పంచిల పదవీ కాలంలో జరిగిన జమా ఖర్చులుపై విచారణ చేసి నివేదిక ఉన్నతాధికారులకు ఇచ్చాం. తదుపరి చర్యలన్నీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జరుగుతున్నాయి. తమపరిధిలో ఏమీ లేదని ఈఓ వివరణ తెలిపారు.

### వ్యాసరచన పోటీల్లో
## వేంపల్లె ఉషాకిరణ్ విద్యార్థుల పతిభ



వేంపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త ః

వేంపల్లె ఉషాకిరణ్ పాఠశాల విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచారు. భగవాన్ సత్యసాయిబాబా 99వ జయంతిని పురస్కరించుకుని సత్య సాయి సేవా సితి ఆధ్వర్యంలో మానవతా విలువలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉషాకిరణ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిబ కనపరిచి బహుమతులు సాధించినట్లు కరస్పాండెంట్ రమణారెడ్డి తెలిపారు. ఆంగ్ల విభాగంలో కె.స్నేహిత, ఎస్.మహిమ, పి.తేజేష్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారు. తెలుగు విభాగంలో ఎం.చందన, జె.పవిత్ర, జి.హిమబిందులు ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారు. బహుమతులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కరస్పాండెంట్ రమణారెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

వేంపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త ః

వేంపల్లెకు చెందిన శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచినట్లు కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి తెలిపారు. శ్రీసత్యసాయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా సత్యసాయి విద్యా విధానం విశిష్టతను తెలియజేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వేంపల్లె శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్‌లో కె.లిఖిత, జి.దీక్షిత, తనుశ్రీలు ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారు. అలాగే తెలుగులో పౌర్ణిమ, మనోజ్‌కుమార్, ఆర్.దీక్షితరెడ్డిలు మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో నిలిచారు.



## ఖాజీపేటలో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



ఖాజీపేట, నవంబర్ 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఖాజీపేటలో అయ్యప్ప స్వామి 8వ గ్రామోత్సవాన్ని కార్తీక మాసం నాలుగో సోమవారం నాడు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 5గంటలకు మూల విరాట్‌కి పంచామృత అభిషకం, ఏడు గంటల పదిహేను నిమిషాలకు గణపతి పూజ, ఎనిమిది గంటల ముప్పై నిమిషాలకు ఉత్సవ మూర్తులకు అభిషేకము, పది గంటలకు గణపతి హోమం, సుబ్రమణ్య నవగ్రహ, లక్ష్మీ నారాయణ రుద్ర స్వాహాకార పరిహారపుత్ర అయ్యప్ప స్వామిలకు హోమంలు అని అనంతరం 12గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం కలదని తెలిపారు. అలాగే సాయంత్రం 2:30గంటలకు లడ్డూ వేలంపాట, సాయంత్రం మూడు గంటల నుండి అయ్యప్ప స్వామి గ్రామోత్సవం కార్యక్రమం మొదలవుతుంది. తదుపరి చెక్క భజన కోలాటం మరియు ప్రత్యేక ఆకర్షణగా కేరళ వాయిద్యాలతో సంగీతం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దీపోత్సవంలో పాల్గొను భక్తాదులు(స్త్రీలు) ఒంటి గంటకు దేవస్థానమునకు చేరుకోవాలని తెలిపారు. కన్నె స్వాములకి మరియు దీపోత్సవంలో పాల్గొను మహిళలకి అవసరమైన పూజా సామాగ్రి కమిటీ వారు సమకూర్చునని కమిటి వారు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని ధన, వస్తు, రూపేనా, సహాయ సహకారములు అందించి స్వామి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## అసంపూర్తి పక్కా గృహాలు పూర్తి చేయండి

తంబళ్లపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో గత ప్రభుత్వంలో మంజూరై అసంపూర్తిగా ఉన్న పక్కా గృహాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయడానికి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు హౌసింగ్ ఏఈ సుజాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె హౌసింగ్ ఇన్‌ఛార్జి డీఈ భాస్కర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పలు దశల్లో నిర్మాణంలో ఉన్న పక్కా గృహాల లేఅవుట్లు పరిశీలనతో పాటు నిర్మాణం చేయని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఆమె వెంట ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



### బాలల అవగాహన చట్టం గురించి
## ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి

బద్వేలు అర్బన్, నవంబర్ 23 ( ప్రభాతవార్త )



18 సంవత్సరాల లోపు బాలలందరూ తమకు ఉన్న చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది జి మహేష్ పేర్కొన్నారు. శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రాజెక్ట్ డైరెక్టర్ కడప వారి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా బద్వేల్ లోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల యందు విద్యార్థినులకు బాలలకు సంబంధించిన బాలల న్యాయ చట్టం, పోక్సో చట్టము, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ (1098) తో పాటు పిల్లలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు వంటి వాటిపై అవగాహన కల్పించారు. అలాగే అందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. 18 సంవత్సరాల లోపు పిల్లల కోసం బాలల న్యాయ చట్టం ఉందని 18 సంవత్సరాల లోపు ఉన్నటువంటి పిల్లలందరూ ఈ చట్టం పరిధిలోనికి వస్తారన్నారు. పిల్లలు అనేక రకాల సమస్యలు ,ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి వారికి మిషన్ వాత్సల్య పథకం ద్వారా అందిస్తున్నటువంటి సేవలను వివరించడంతో పాటు సమాజంలో జరుగుతున్నటువంటి ప్రతి విషయాల పైన అవగాహన పెంపొందించుకోవాలని అనాలోచిత తొందరపాటు నిర్ణయాలతో చక్కటి భవిష్యత్తును కోల్పోకూడదని సూచించారు. రక్షణ అధికారి వీరబల్లి క్రిష్ణ ప్రతిరూప్ మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న పిల్లలు ఏ పని చేసిన పటికీ ఆలోచించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్త పడాలని ,సత్ప్రవర్తనతో మెలగాలని అప్పుడే మీరు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరుకోగలరని పిల్లలకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీ నారాయణ, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కందుల లక్ష్మమ్మ 33వ వర్ధంతి



కందుల లక్ష్మమ్మ 33వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ నాన్ టీచింగ్ స్టాఫ్ అందరికీ వస్త్ర దానం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీమతి కే రాజేశ్వరి గారు ఘన నివాళి అర్పించారు. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే చంద్ర ఓబుల్ రెడ్డి గారు మాట్లాడుతూ తన తండ్రి ఉన్నత ఆశయాలతో స్థాపించిన ఈ విద్యా సంస్థలో ఎందరో నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని సంతోషం వ్యక్తం చేశారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి రత్నమ్మ మాట్లాడుతూ 2008 లో స్థాపించిన ఈ విద్యా సంస్థ మరింత అభివృద్ధి చెంది మరింత మంది విద్యార్థులకు చేయూత నివ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆ తర్వాత కందుల లక్ష్మమ్మ సమాధి వద్ద నివాళులు అర్పించారు.తర్వాత వృద్ధాశ్రమం లోని వృద్ధులకు పండ్లు పంచి పెట్టారు.

## శ్యామలాంబ అమ్మవారికి దీప దుర్గా పూజలు

చిట్వేలి, నవంబర్ 23, ప్రభాతవార్త:



స్థానిక శ్రీ భువనేశ్వరి శ్యామలాంబ సమేత శ్రీసోమేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం సంతరించుకుని శుక్రవారం రాత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి దీప దుర్గా పూజను అర్చకులు సురేంద్ర, నాగ పవన్‌లు వైభవంగా నిర్వహించారు. అష్టోత్తర నామాలతో కుంకుమార్చన, మహా మంగళహారతి, దీప, దూప నైవేద్యాలను సమర్పించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సామూహిక కుంకుమార్చన పూజలను నిర్వహించారు. ఆరోగ్య, ఉద్యోగ,శత్రు భయాలను దూరం చేయడం ఈ పూజా విశేషమని అర్చకులు తెలపారు.

## పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన ఆర్డీవో



బద్వేలు, నవంబరు 23 (ప్రభాతవార్త):

త్వరలో జరగబోయే ఎన్నికల దృష్టిలో ఉంచుకుని శనివారం ఆర్డీవో చంద్ర మోహన్ పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. మున్సిపాలిటీలోని పోలింగ్‌స్టేషన్ లన్నింటిని పరిశీలించి సిబ్బందితో చర్చించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా సిద్దంగా ఉండాలని అధికారులకు సూచించారు.గతంలో జరిగిన ఎన్నికలలో పోలింగ్‌స్టేషన్‌ల పనితీరులో లోపాలు ఉన్నాయా, ప్రస్తుతం సరిదిద్దే పరిస్థితి నెల కొన్నదా అని అధికారులతో మాట్లాడి పట్టణంలోని అన్ని స్టేషన్‌లను పరిశీలించారు. బద్వేలు తహశీల్దారు ఉదయభాస్కర్‌రాజుతో కలిసి పోలింగ్‌స్టేషన్‌లను తనిఖీ చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. అవసరమైతే మార్పులు, చేర్పులు చేసే అంశంపై చర్చించారు.

## కబడ్డీ జట్టుకు ఎంపిక హర్షణీయం

వేంపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త ః

వేంపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని వి.మానస కబడ్డీ జట్టుకు ఎంపిక అవడంపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విశ్వవిద్యాలయం మహిళల కబడ్డీ జట్టులో వరుసగా రెండోసారి స్థానం సాధించింది. ఈనెల 28, 29 తేదీల్లో తమిళనాడు అలగప్ప విశ్వవిద్యాలయంలో జరగనున్న దక్షిణభారతదేశ విశ్వవిద్యాలయ మహిళా కబడ్డీ పోటీల్లో యోగివేమన విశ్వవిద్యాలయం కబడ్డీ జట్టు తరపున ఈ విద్యార్థి పాల్గొననున్నారు. విద్యార్థిని తండ్రి మానస బేల్దారి పని చేసుకుని జీవిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి కబడ్డీ ఆటకు అవసరమైన ట్రాక్ షూట్‌ను విద్యార్థినికి అందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలని, అందుకు ఏ సహాయ సహకారమైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్సీ అన్నారు. ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు, అధ్యాపకులు గంగాధర్, అరవింద్, ఫిజికల్ డైరెక్టరు తేజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎగువగొట్టివీడు విద్యార్థులు

గాలివీడు, నవంబర్ 23(ప్రభాతవార్త):



రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎగువగొట్టివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బాలగంగాధర్‌నాయుడు, కె.శివలు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు బి.శ్రీనువాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముక్కావారిపల్లె ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి త్రోబాల్ పోటీలలో అండర్–14 విభాగంలో 9వ తరగతి చదువుతున్న తమ పాఠశాల విద్యార్థులు ఇరువురు అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరి ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సన్మార్గం వైపు నడిపించేందుకే అయ్యప్ప దీక్ష



గాలివీడు, నవంబర్ 23(ప్రభాతవార్త):

కఠిన నియమ నిష్టలతో సన్మార్గం వైపు నడిపించేందుకే అయ్యప్ప స్వామి మండల దీక్షలు చేపట్టడం జరుగుతుందని గురుస్వామి రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి గోపనపల్లె మార్గంలోని సబ్‌స్టేషన్ వద్ద జ్యువెలరీ దుకాణదారుడు రామాంజులు ఏర్పాటు చేసిన పడిపూజలో అయ్యప్ప స్వామి మాలధారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యుత్ కాంతులు మధ్య అరటి బోదెలతో సర్వాంగ సుందరంగా అలంకరించి అంబలం పూజలో అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. 18 మెట్లకు ప్రత్యేక పూజలు, పదునెట్టాంబడి, ప్రత్యేక అర్చనలు, పంచామృతాలతో ఆ హరిహరసుతునికి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది మాలదారులకు పలు రకాల వంటకాలతో భిక్షను ఏర్పాటు చేశారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త :

విద్యార్థినిలు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యేషాజహన్‌బాషా తెలిపారు. శనివారం రూరల్ మండలం సిటిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 68వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ అండర్–17 నెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా 13జిల్లాల క్రీడాకారులను ఎమ్మెల్యే పరిచయం చేసుకొని శుభాభినందనలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు పోటీతత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. గెలుపు ఓటములను ప్రతి ఒక్కరూ స్వీకరించాలన్నారు. విద్యార్థి దశలోనే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. తమ నియోజకవర్గంలోని సిటిఎం జిల్లాపరిషత్ పాఠశాలలోన మూడు రోజులు పాటు రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలు జరగడం అభినందనీయమన్నారు. అనంతరం స్కూల్‌గేమ్స్ కార్యదర్శి వసంత మాట్లాడుతూ ఈనెట్‌బాల్ పోటీలు మూడురోజులు పాటు లీగ్‌కమ్ నాకౌట్ పద్దతిలో జరుగుతాయన్నారు. ఈ టోర్నమెంటుకు రాష్ట్ర కమీషన్‌వారి ఆద్వర్యంలో అబ్జర్వర్‌గా రామాంజనేయులను నియమించడం జరిగిందన్నారు. ఈ టోర్నమెంటు తరువాత ఇందులోనే రాష్ట్ర జట్టును ఎంపిక చేసి పంజాబ్‌రాష్ట్రం లూథియానాలో జరిగే పోటీల్లో రాష్ట్రజట్టు పాల్గొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ రామాంజనేయులు, హెచ్ఎం ఆంజినేయులు, ఎన్‌సిసి అధికారి గిరిధర్‌నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగరాజు, సురేష్‌బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు, సర్పంచ్ ఆనంద పార్థసారధి, రెడ్డిస్వామి తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ లోక్ అదాలత్
## సేవలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంవిఎస్ పద్మ



పీలేరు నవంబర్ 23 ప్రభాతవార్త ః

జాతీయ లోక్ అదాలత్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేందుకు న్యాయవాదులు, పోలీసు అధికారులు సహకరించాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎంవిఎస్ పద్మజ తెలిపారు. డిసెంబర్ 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు ఎక్కువ కేసులు పరిష్కరించుకునేలా చూడాలని న్యాయమూర్తి స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పోలీసు శాఖ అధికారులు, న్యాయవాదులతో వేర్వేరుగా సమావేశాలు జరిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మోటార్ వాహన కేసులు, సివిల్, క్రిమినల్ కేసులు, మెయింటెనెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాదాల కేసులు అధిక మొత్తంలో పరిష్కరించుకునేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె. రవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్. గాయత్రి, బార్ అధ్యక్షులు బిసి పురుషోత్తం రెడ్డి, కార్యదర్శి ఆర్. చంద్రశేఖర్, ఇతర న్యాయవాదులు, పీలేరు అర్బన్ సీఐ యుగంధర్, ఇతర మండల ఎస్సైలు, ఎక్సైజ్ సీఐ, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు. అనంతరం న్యాయమూర్తులు స్థానిక సబ్ జైల్ లో సందర్శించి, అక్కడి ఖైదీల సమస్యలను, సౌకర్యాలను, ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

## సామూహిక రుద్ర పూజకు అందరూ ఆహ్వానితులే

కాశినాయన, నవంబర్ 23, (ప్రభాతవార్త):



అవదూత కాశినాయన మండలము పిట్టికుంట గ్రామములోని రామాలాయము ఆవరణము నందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో మహా పవిత్రమైన మాసం కార్తీక మాసం సందర్భంగా 27వ తేదీ రాత్రి 6,30,నుండి 8, గంటలవరకు సామూహిక రుద్ర పూజ నిర్వహిస్తున్నట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆధ్యాత్మిక సద్గురువులు పరమ పూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ శిష్యులు స్వామీజీ, వేద పండితులచే సామూహిక రుద్ర పూజ నిర్వహిస్తారు. శాస్త్రబద్ధంగా నమకం చమకం వినసొంపుగా ఉచ్చరిస్తారు. అందరూ ఆహ్వానితులే పూజ అనంతరం పాల్గొనే భక్తులకు పిట్టికుంట గ్రామస్థులచే అల్పాహారం టిఫన్ ఏర్పాటు చేస్తున్నారు అయ్యప్ప స్వాములు అన్నిరకాల మాలవేశిన స్వాములు చుట్టు పక్కన గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు వ్యక్తిగత సంకల్ప పూజలో పాల్గొనేవారు ఈ 9441932390 కు కాల్ చేయాలన్నారు.